మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 110 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad
ఆదివారం 21 జులై 2024

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- రెండ్రోజుల పాటు పర్యటన
- కాంగ్రెస్ అగ్రనేతలు, పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యే అవకాశం



హైదరాబాద్,జూలై20(ప్రజా మంటలు): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మిగతా 2లో..

# జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

**సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత**
**రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం**
**సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా**
**ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్**
**డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు**
**నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం**

హైదరాబాద్, (ప్రజా మంటలు): హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో



## 25న కేబినేట్ భేటీ..

**- బడ్జెట్‌కు ఆమోదముద్ర**

హైదరాబాద్,జూలై20 (ప్రజా మంటలు):



ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ జరుగనుంది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ బ్జడెట్‌కు ఆమోదం తెలపనుంది. మరోవైపు.. ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బ్జడెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ తెలిపారు. రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండు మరియు రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని, తద్వారా సభ్యులు దానిని పరిశీలించడానికి.. చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికి తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.

## పలువురు ఐఏఎస్‌ల బదిలీ..

**జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్**

హైదరాబాద్,జూలై20 (ప్రజా మంటలు):

తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రవాణా, గృహనిర్మాణం, సాధారణ పరిపాలన శాఖ (స్మార్ట్ గవర్నెన్స్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్, సాధారణ పరిపాలన శాఖ (సర్వీసుల) ముఖ్య కార్యదర్శిగా బెనహర్ మహేష్ దుత్ ఎక్కా నియమితులయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌గా ఎ.శరత్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొర్ర లక్ష్మి, విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శిగా హరీష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. హనుమకొండ స్థానిక సంస్థల అదనపు కమిషనర్ రాధిక గుప్తా మేడ్చల్ కు బదిలీ అయ్యారు.

## పొలిట్రిక్స్

గంటకొక మోసము
పూటకొక వేషము,
సరికొత్త పద్ధతుల్లో
సైబర్ నేరగాళ్ల వైనము !

సాంకేతికత నైపుణ్యత
సంబరాల అంబరం,
'అలర్ట్' గా లేకపోతే
అదే మనకు అంధకారం !!

-న్యాలకంటి నారాయణ

-న్యాలకంటి నారాయణ
9346200066



## కాళేశ్వరంపై కెసిఆర్, కెటిఆర్‌ల ఉచిత సలహాలు అక్కర్లేదు


- కమీషన్ల కోసమే ప్రాజెక్టును రీ డిజైన్
- కేసీఆర్ హయాంలోనే మేడిగడ్డ కూలింది
- తుమ్మడిహట్టి దగ్గర ప్రాజెక్టుకట్టి ఉంటే ఇంకోలా ఉండేది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి):దిల్లీ: గత ప్రభుత్వం అట్టహాసంగా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కానీ, అంతకుముందే 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా రూ.38 వేల కోట్ల అంచనాతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టిందని గుర్తు చేశారు. అలాంటి ప్రాజెక్టును కేసీఆర్ పక్కకు నెట్టారని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద నీరు లేదని ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని, కేవలం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. దిల్లీలో ఏర్పాటు మిగతా 2లో..

## చేనేత, జౌళిశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్,జూలై20 (ప్రజా మంటలు): చేనేత, జౌళిశాఖలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 30 ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆ శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ ప్రకటించారు. వాటిలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ 8, టెక్స్‌టైల్ డిజైనర్ ఉద్యోగాలు 22 ఉన్నట్టు తెలిపారు. ఐఐహెచ్‌టీ నుంచి చేనేత టెక్నాలజీలో డిప్లొమో చేసిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులని ఆమె వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో పాటు సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులు తాత్కాలిక పద్ధతిన మూడేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుందని శైలజారామయ్యర్ స్పష్టం చేశారు.

## ప్రజా నాడి




## నీట్ యూజీ ఫలితాలు విడుదల

**- పరీక్ష కేంద్రాల వారీగా వెల్లడించిన ఎన్టీఏ**

దిల్లీ (ప్రజా మంటలు): నీట్–యూజీ 2024పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్–యూజీ ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్టీఏ) శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్–యూజీ పరీక్షలో అవకతవకలు (ఔఇఖ ఖీనీలి) జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్షా కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్టీఏను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా.. లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్టీఏ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపడకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్టీఏ నేడు ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ ఏడాది మే 5న నీట్ యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.




## భారీగా డ్రగ్స్ పట్టివేత

**- రాజస్థాన్‌కు చెందిన నిందితుల అరెస్టు**



హైదరాబాద్, జూలై 20 (ప్రజా మంటలు): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు, వ్యాపారవేత్తలే లక్ష్యంగా విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ శంషాబాద్, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి.. వారి నుంచి 1,250 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.7 కోట్లు ఉంటుందని తెలిపారు. నిందితులు నలుగురూ రాజస్థాన్‌కు చెందిన వారేనని సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి మీడియాకు వెల్లడించారు. హెరాయిన్‌ను చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి.. బస్సుల్లో తీసుకొస్తున్నట్లు చెప్పారు.

**మొదటి పేజీ తరువాయి**



# కాళేశ్వరంపై కెసిఆర్, కెటిఆర్‌ల ఉచిత సలహాలు అక్కర్లేదు

చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ”ఎక్కువ నిధులు కేటాయిస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా పెరగలేదు. ఐదేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద కేవలం 65 టీఎంసీలు ఎత్తిపోశారు. ఏడాదికి సగటున కేవలం 13 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. కాళేశ్వరం అన్ని పంపులు నడిస్తే కరెంటు బిల్లు రూ.13వేల కోట్లు అవుతుంది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. కరెంట్ బిల్లు రూ.వెయ్యి కోట్లు మాత్రమే ఉండేది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేశారు. అప్పటికీ మేడిగడ్డ పియర్స్ 5 ఫీట్లు కుంగాయి. మేడిగడ్డ బ్యారేజి కుంగిన విషయాన్ని కూడా భారాస నేతలు ఒప్పుకోవట్లేదు. ఎవరో బాంబు పెట్టి ఉంటారని సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం విషయంలో ఏం చేయాలనే దానిపై ఇంజినీర్లతో చర్చిస్తున్నాం. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ సూచన మేరకు ముందుకెళ్తాం. రిపేర్లు చేస్తే.. కాళేశ్వరం పనికి వస్తుందేమో పరిశీలిస్తున్నాం. బ్యారేజీ అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలాలని ఇంజినీర్లు చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం గేట్లు ఎత్తాలని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది” అని ఉత్తమ్ తెలిపారు.భారాస దోపిడీ విధానానికి కాళేశ్వరం ప్రాజెక్టు బలైపోయిందని ఉత్తమ్‌కుమార్ విమర్శించారు. తెలంగాణ ప్రజల అమూల్యమైన సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు దుర్వినియోగం కాకూడదని భావిస్తున్నామన్నారు. మరమ్మతులు చేసైనా ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో ఉన్నట్లు చెప్పారు. “అన్నారం బ్యారేజీలో భారీగా సీపేజీ ఉంది. ఏదైనా నిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ముందుకెళ్తాం. తుమ్మిడిహట్టి వద్ద అదనంగా ఒక ప్రాజెక్టు నిర్మించి తీరుతాం. గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నీరు తరలించేలా నిర్మిస్తాం. కాళేశ్వరం ఉపయోగంలోకి వస్తే.. దానిని కొనసాగిస్తాం” అని ఉత్తమ్ వివరించారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం

30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక పక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

## అధికారమే మారింది

### - పాలన పాతదే: కిషన్‌రెడ్డి

హైదరాబాద్ (ప్రజా మంటలు):
నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. ‘కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి‘ అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# సంకీర్ణ రాజకీయాలకు ఆద్యుడు ఎన్టీఆరే..

**- రాజకీయాల్లో ఆయనో ట్రెండ్ సెట్టర్**
**- కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు**
**- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం**
**- తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి**
**- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్**



హైదరాబాద్ (ప్రజా మంటలు):



రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుంది

- మూసీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం
- ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం
- ప్రపంచ పర్యాటకులు వచ్చేలా అభివృద్ధి
- జంటనగరాల నుంచే తెలంగాణకు 65శాతం ఆదాయం
- హైదరాబాద్‌కు ఎవరొచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్ (ప్రజా మంటలు):
ప్రపంచ పర్యాటకులు మూసీకి వచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మూసీని చూస్తే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వచ్చేలా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీ అంటే ముక్కు మూసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయడానికి మీ సహకారం కావాలని కోరారు. ఔటర్‌రింగ్‌రోడ్డు, రీజినల్‌రింగ్‌రోడ్డు మధ్య సెమి అర్బన్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఫ్లైఓవర్–పైకి ఉమెన్‌బైకర్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అనుమతించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, “గోపనపల్లి ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుంది. మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది. హైదరాబాద్ అభివృద్ధికి హైడ్రా అనే వ్యవస్థను తీసుకువస్తున్నాం. చిన్న వర్షం పడినా మన కాలనీలు మురికి కాల్వలు అయిపోతున్నాయి. మూసీని అభివృద్ధి చేసే బాధ్యత మాది. ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లతో మూసీని అభివృద్ధి చేస్తాం”. అని వెల్లడించారు.తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు ఎవరు వచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. దేశం నలుమూలల నుంచి ఎవరొచ్చినా అక్కున చేర్చుకుంటున్నామన్నారు. వైఎస్సార్ హయాంలో హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గోపనపల్లిలో ఎకరం రూ.100 కోట్లు పలుకుతోందని అన్నారు. గోపనపల్లికి వచ్చిన ఐటీ, ఫార్మా సంస్థల వల్ల భూమి ధర పెరిగిందని వివరించారు. “ ఈ ప్రాంతంలో అవసరం కోసం అవసరమైన ఏ నిధులను ఆపకుండా పూర్తిస్థాయిలో ఎక్కడికక్కడ వేగంగా మీకు నిధులిస్తున్నాం. ఈ ప్రాంతం అభివృద్ధిని



ప్రభుత్వం తీసుకుంటుంది. మన నగరానికి తలమానికం మూసీ నది. అలాంటి మూసీ నది మురికి కూపంగా మారి, ప్రపంచంలో ఉన్న చెత్త మొత్తం మూసీ నదిలో వేసే పరిస్థితి ఉంది. కాల్వలు, నాలాలు కబ్జా పెట్టుకుని మూసీ వైపు వెళ్లాల్సిన నీళ్లను మనం ఎక్కడికక్కడ కబ్జాలతో అడ్డుకోవడంతో ఈరోజు మన కాలనీలు అన్నీ చిన్న వర్షం పడినా జలమయం అయిపోతున్నాయి. తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు ఎవరు వచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. దేశం నలుమూలల నుంచి ఎవరొచ్చినా అక్కున చేర్చుకుంటున్నా మన్నారు. హైదరాబాద్ లోని గోపనపల్లి ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. పై వంతెనను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఫ్లైఓవర్ పైకి ఉమెన్ బైకర్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి అనుమతించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.“గోపనపల్లి ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుంది. మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది. హైదరాబాద్? అభివృద్ధికి హైడ్రా అనే వ్యవస్థను తీసుకువస్తున్నాం. చిన్న వర్షం పడినా మన కాలనీలు మురికి కాల్వలు అయిపోతున్నాయి. మూసీని అభివృద్ధి చేసే బాధ్యత మాది. ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లతో మూసీని అభివృద్ధి చేస్తాం,ఈ ప్రాంతంలో అవసరం కోసం అవసరమైన ఏ నిధులను ఆపకుండా పూర్తిస్థాయిలో ఎక్కడికక్కడ వేగంగా మీకు నిధులిస్తున్నాం. ఈ ప్రాంతం అభివృద్ధిని ప్రభుత్వం తీసుకుంటుంది. మన నగరానికి తలమానికం మూసీ నది. అలాంటి మూసీ నది మురికి కూపంగా మారి, ప్రపంచంలో ఉన్న చెత్త మొత్తం మూసీ నదిలో వేసే పరిస్థితి ఉంది. కాల్వలు, నాలాలు కబ్జా పెట్టుకుని మూసీ వైపు వెళ్లాల్సిన నీళ్లను మనం ఎక్కడికక్కడ కబ్జాలతో అడ్డుకోవడంతో ఈరోజు మన కాలనీలు అన్నీ చిన్న వర్షం పడినా జలమయం అయిపోతున్నాయి” అని సీఎం రేవంత్ అన్నారు

# పాఠశాలల పనివేళల్లో మార్పులు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు నిర్వహణ

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

# "ఆడపిల్లను పుట్టనిద్దాం.....బతకనిద్దాం..ఉత్తమురాలుగా ఎదగనిద్దాం"

## "చైతన్య పథంలో సాగుతున్న బాలికా.. సాగాలి నీవింకా"

నేటి సమాజంలో బాలికలు దేనిలో తక్కువ కాదు.అన్ని రంగాల్లో ముందుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బాలికలు మారాలి. మహిళలు ఏ రంగములో ఎదగాలన్న, అన్ని విషయాల్లో అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మేము అమ్మాయిలం అనే భయాన్ని విడిచిపెట్టి నట్లయితే భవిష్యత్ లో ఉన్నత స్త్రీ గా ఉండే అవకాశం ఉంది. విద్యార్థి దశ నుండే ఈ అలవాటు బాలికలకు కలిగేలా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు వారిని మానసికంగా బలవంతులను చేయాలి.

సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి, బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్యా, సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎన్నో అవగాహన సదస్సులు జరుపుతోంది. ఈ కార్యక్రమము స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుంది.

ప్రపంచవ్యాప్తంగా, 129 మిలియన్ల మంది బాలికలు బడి బయట ఉన్నారు.ప్రాథమిక విద్యలో 49 శాతం దేశాలు మాత్రమే లింగ సమానత్వాన్ని సాధించాయి. మాధ్యమిక స్థాయిలో, అంతరం పెరుగుతతూనే ఉంది.42 శాతం దేశాలు దిగువ మాధ్యమిక విద్యలో లింగ సమానత్వాన్ని సాధించాయి మరియు ఉన్నత మాధ్యమిక విద్యలో 24 శాతం ఉన్నాయి.బాలికల విద్య ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తు అసమానతలను తగ్గిస్తుంది. ఇది మరింత బలపడితే సమాజానికి మంచితో పాటు సామర్థ్యాన్ని పెంచేలా చేస్తుంది.

సమాజం వేగంగా పురోగమించడానికి,భారత దేశం ప్రపంచంలో అగ్రదేశాల జాబితాలో ఉండడానికి ,మానవ వనరుల అభివృద్ధికి విద్యారంగంలో వస్తున్న మార్పులు ముఖ్యమైనవి. భావి భారత పౌరులను తీర్చి దిద్దడములో విద్యావ్యవస్థ కీలకమైనది. బాలలందరికి విద్యను అందించడానికి విద్యాహక్కు చట్టం అమలవుతుంది.దీని ద్వారా బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని అవకాశం ఉంది.

దేశాభివృద్ధి జరగాలంటే పురుషులతో పాటు మహిళలు ముందుండాలి. అందుకోసమే బాలికలకు విద్యలో మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తుంది. బాలికల,యువతుల మరియు మహిళల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నది. ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని ఆనందించే వారు కొంత మంది ఉండ వచ్చు, కానీ ఏదో తెలియని బాధ మరికొందరిలో, అయ్యో ఆడపిల్ల పుట్టిందా అనే నిట్టూర్పు ఇంకొందరిలో.

గతంలో భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్ మెంట్ మిషన్' పేరుతో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కుడా ఈ విషయంపై పూర్తి బాధ్యత తీసుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ విషయంపై సామాజిక అవగాహనా పెంచి, బాలికలకు విముక్తి కలిగించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంది. ఈ అవగాహనను మరింతగా పెంచేందుకు భాగంగా, మన దేశంలో స్ఫూర్తిగొలిపే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మహిళా సాధికారతను బాలికల విద్య, పోషకాహారం, న్యాయం, విద్య, సహాయం, సంరక్షణ వంటి అంశాలకు సంబంధించిన కనీస హక్కులపై దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేలా చైతన్యం కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

బాలికల విద్యపై పెట్టుబడి పెట్టడం వల్ల సమాజాలు, దేశాలు మరియు ప్రపంచం మొత్తం రూపాంతరం చెందుతుంది. విద్యను పొందిన బాలికలు ఆరోగ్యకరమైన, ఆదర్శప్రాయంగా నిలిచే జీవితాన్ని గడపడానికి ఎక్కువ అవకాశం ఉంది. వారు కొంత ఆదాయాన్ని సంపాదిస్తు,కుటుంబానికి ఆధారమవుతున్నారు.దీనివల్ల ప్రతి నిర్ణయములో వారి ఆలోచనలు తీసుకొనే అవకాశం ఉంది.వారి ఆలోచనలు తమకు మరియు కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును అందించేలా ఉంటాయని ,వారి అనుభవం,అవగాహన వల్ల కుటుంబానికి మంచి పెరుస్తుం.

బాలికల విద్యకు అడ్డంకులకు కారణాలు అనేకం.అందులో ముఖ్యంగా పేదరికం, బాల్య వివాహాలు మరియు లింగ ఆధారిత భేదాలు, అవగాహన లోపం వంటివి కారణంగా చెప్పవచ్చు. చిన్నారులను పాఠశాలలో చేర్చేటప్పుడు పేద కుటుంబాలు తరచుగా అబ్బాయిలకు అనుకూలంగా ఉంటూ, ఇంగ్లీష్ కాన్వెంట్ స్కూల్ లో బాలికలను స్థానిక పాఠశాలల్లో చేర్చడం ఇప్పుడుకుడా గ్రామాల్లో నిత్యం కనబడుతుంది.

బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన ఉంటే ఆడపిల్లల పట్ల వివక్ష ఉండదు. కాబట్టి ప్రతి ఒక్కరికి అవగాహన కొరకు ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవాలి.ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ "ఆడపిల్ల" అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత కూడా అమ్మాయిలకు సమాజములో ఎన్నో ఇబ్బందులు ఎదురవుచున్నాయి. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. ఈ కార్యక్రమంలో ప్రజలందరికి ఆడపిల్లల యొక్క గొప్పతనం,వారి ఆవశ్యకతను తెలియ చేసి వారిపట్ల ఉన్న తక్కువ భావనను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు..

బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు ప్రభుత్వం "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం కింద బాలికల రక్షణ కోసం, వారికి విద్యనందించేందుకు నిత్యం అవగాహన, చైతన్య కార్యక్రమలు అమలు చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ప్రతీ వెయ్యిమంది పురుషులకు 940 మంది మాత్రమే మహిళలు ఉన్నారు. అలాగే, 6 సంవత్సరాల లోపు ఆడపిల్లలైతే ప్రతి 1000 మంది మగ పిల్లలకు 914 మంది మాత్రమే ఉన్నారు.గత పది సంవత్సరాల కాలంలో సుమారు 30 లక్షల మంది బాలికల సంఖ్య తగ్గింది. దీంతో బాల బాలికల లింగ నిష్పత్తిలో వ్యత్యాసం బాగా పెరిగింది. మొత్తం జనాభాలో బాలికల సంఖ్య తగ్గిందని కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన 'చిల్డ్రన్ ఇన్ ఇండియా – ఏ స్టాటిస్టికల్ అప్రైజల్' అనే నివేదిక ద్వారా తెలియపరిచారు.

సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి చాలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బాలల విద్యాహక్కు చట్టం అమలు కోసం, రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతోంది. అందులో ముఖ్యమైన అంశం బాలికా విద్య.రాష్ట్రంలో ని బాలికలందరికి సమానత్వం, సమన్యాయం,విద్యారంగంలో నే కాకా సామాజికంగా సాధికారత సాధించాల్సిన అవసరం ఉంది.పాఠశాలల్లో బాలికలనమోదు, వారికి నేర్పే పాఠాలు నిజ జీవితములో ఎదురయ్యే సమస్యలను ,సవాళ్ళను తెలివిగా పరిష్కరించుకునే విదంగా ఉండాలి.వివక్షకు, హింసకు,అసమానతలకు గురి అవుచున్న బాలికలను చైతన్యపరుస్తూ,ధైర్యాన్ని కలిగించాల్సిన భాద్యత మన అందరిమీద ఉంది

గడప రఘుపతిరావు
9963499282

# ఏది భరోసా

కలకాలం కష్టాల
ఊబిలో చిక్కుకొని
కన్నీళ్లతో కాలం వెళ్ళబుచుతూ
కాల గమనంలో కలిసిపోయేటి
మహిళల జీవితాలకు...
ఏది భరోసా....

అందరి ఆకలి తీర్చుటకు
అహర్నిశలు శ్రమిస్తూ
అప్పుల ఊబిలో చిక్కి
అసువులు భాస్తున్న
రైతన్న బతుకుకు...
ఏది భరోసా....

అమ్మానాన్నల
ఆశయ సాకారం కోసం
అనుక్షణం తపిస్తూ
నిరుద్యోగ సమస్యతో
నిరంతరం నీరుగారిపోయే
యువత భవితకు...
ఏది భరోసా....

బిడ్డల ఉన్నతికై
సర్వస్వం ధారపోసి
వృద్ధాప్యంలో....
ఆదరించే తోడులేక
ఒంటరిగా కాలం వెళ్ళబుచ్చుతున్న
తల్లిదండ్రుల జీవితాలకు....
ఏది భరోసా....

పట్టెడు మెతుకులకోసం
ప్రతిక్షణం పరితపిస్తూ
బతుకు పోరులో ఓడి...
చితికి శిథిలమైపోతున్న
నిరుపేదల జీవితాలకు
ఏది భరోసా.

రచన:
బుదారపు లావణ్య
జనగామ

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్



# పాలాభిషేక రహస్యం




సరిపురం గ్రామంలో సోవమ్మ,రాజయ్య దంపతులు నివశిస్తుండేవారు.

అమరావతి గ్రామంలో నివశిస్తున్నతన అన్నయ్య రంగనాధం ఇంటికి వెళ్ళిన సోవమ్మ కన్నిటితో " అన్నయ్య కోర్టులో నాభర్త ఓడిపోయారు . పైగా మేము నివశిస్తున్న యిల్లు నెలలోగా ఖాళీ చేయాలని తీర్పు వచ్చింది " అన్నది . " అమ్మాఆస్తినీ కోల్పోవచ్చు కానీ ఆత్మస్థైర్యాని ఎన్నడూ కోల్పోకూడదు. మనిషి ఆపదలో భయపడకూడదు. ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి ,మన ఊరి పొలిమేరలలోని మన సపోట తోటలో ఉన్న ఇంట్లో ఉండండి. నేను నాలుగు పాడి పసువులు తీసిఇస్తాను ,పక్కనే మన పూర్వీకులు కట్టించిన పురాతన శివా లయం ఉంది. పసువులకు పాకా వేయిస్తాను,గుడికి వచ్చే వారంతా నీదగ్గర పాలు కొనేలా చేస్తాను. నీళ్ళు కలపని పాలు వచ్చిన వారికి అమ్మకో " అన్నాడు.రంగనాధం.

" అన్నా నలభై ఏళ్ళగా ఆ ఆలయానికి రాని ప్రజలు ఇప్పుడు వస్తారంటావా ?" అన్నది సోవమ్మ." జనం తండోపతండాలుగా వస్తారు. నన్ను నమ్ము " అన్నాడు రంగనాధం.

రంగనాధం చెప్పినట్లే జనం శివాలయంలో అభిషేకం చేయించడానికి రాసాగారు.మరో వారం రోజులనుండి జనం పెద్ద ఎత్తున శివాలయానికి రాసాగారు.అలా వచ్చి జనం, రంగనాధం నిర్మించిన గదలలో నిద్రించి ఆలయ ప్రాంగణంలోని స్నానాల గదులలో స్నాననంచే,సి తడి బట్టలతో నీళ్ళుకలవని ఆవు పాలతో శివునికి అభిషేకం చేయించుకుని తమకోరికలు శివునికి వెల్లడించుకుని వెళ్ళసాగారు.ఈ ఆలయంలో అభిషేకం చేయించుకున్నందుకు నాకు మంచి జరిగింది అంటూ ,పలు ఊర్ల ప్రజలు మాధ్యమాలలో పోస్టులు పెట్టడం వలన,జనం బాగా ఆలయం పటట్ల బాగా ఆకర్షితులు అయ్యారు.

ఆలయప్రాంగణంలోటెంకాయలు,పండ్లు,పూలమాలలు, వ్యాపారం ఆరంభించాడు సోవమ్మ భర్త . ఆలయం రంగనాధం పూర్వీకులు కట్టించిందికావడం,ఆలయ పరిసర భూములు అన్ని రంగనాధానివే కావడంతో మరొకరువచ్చి అక్కడ పాలు,పండ్లు,టెంకాయలు వంటివి అమ్మలేకపోయారు. తను నిర్మించిన గదుల అద్దె,అభిషేకం రుసూము, పార్కింగ్ రుసూమువంటి వాటిపై వచ్చే ధనంతో రంగనాధం లక్షలు సంపాదించసాగాడు.

సోవమ్మ పాలవ్యాపారం చేయసాగింది. ఉదయం నలభై లీటర్లు ,సాయత్రం ముప్పై లీటర్ల పాలు తన పసువుల నుండి వచ్చేవి. తమకళ్ళముందే పాలు పిదికి పోయడంతో సోవమ్మఆవు పాలు అందరూ అభిషేకానికి తీసుకు వెళ్ళేవారు.పాలు మిగిలితే ప్రభుత్వపాలకేంద్రానికి పోసేది సోవమ్మ.

అలా అనతి కాలంలోనే ధనవంతురాలైనది సోవమ్మ. ఇంతకాలం ఈ శివాలయానికి ఎక్కువగా రాని ప్రజలు ఇప్పుడు ఎందుకు వస్తున్నారో సోవమ్మకు అర్ధంకాని రహస్యంగా మిగిలిపోయింది. రంగనాధం తన మిత్రుల ద్వారా అన్ని విధాల పెద్దపెట్టున ప్రచారం చేయించాడన్న విషయం సోవమ్మకు ఎన్నటికి తెలియదు.

బెల్లంకొండ నాగేశ్వరరావు .
చెన్నయ్, 9884429899

# "పరబ్రహ్మ స్వరూపుడు గురుదేవుడు"



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

" గురు బ్రహ్మ, గురు విష్ణు
గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపౌర్ణమి' లేదా 'వ్యాసపౌర్ణమి' అని అంటారు. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృష్టమైన సంస్కృతి మనది. గురువు త్రిమూర్తి స్వరూపుడు. బ్రహ్మలా జ్ఞానాన్ని మనలో పుట్టించి , విష్ణువులా రక్షించి, శివుడిలా అజ్ఞానాన్ని తుంచి మంచి చెడులను విశదీకరించి, మానవతా విలువలు, సద్గుణ సంపన్నతలు ఎలా పొందాలో నేర్పుతాడు.

గురు పూర్ణిమను పురస్కరించుకుని గురువులను స్మరించడం వల్ల త్రిమూర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. ఆది యోగి, ఆది గురువైన మహా శివుడు ఆషాఢ పౌర్ణమి నాడు, సప్తర్షులకు జానబోధ చేశాడని శివపురాణం చెబుతున్నది. ఆషాఢ పౌర్ణమి దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞాన బోధ చేసిన రోజుగా దత్త చరిత్ర చెబుతుంది. వ్యాస మహాముని ఈ రోజున సత్యవతీ శంతనులకు జన్మించాడని, కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఇదే రోజున వేదాలను బుక్, యజుస్, సామ, అధర్వణ వేదాలుగా విభజించాడనీ ప్రతీతి. ఈ పుణ్య విశేషాలను పురుస్కరించుకుని ఆషాడ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపు కుంటాము. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గదర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి, వివేక జ్యోతిని వెలిగించి, ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే "కృష్ణం వందే జగద్గురుం" అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు.

"దేవానాంచ ఋషీణాంచ గురుంకాంచన సన్నిభం
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం"

గురువు అంటే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు. గురువు శిష్యులలోని అజ్ఞానాంధకారాలను నిర్మూలించి జ్ఞానాన్ని, వెలుగును అందించే వాడు. పురాణాల ప్రకారం దేవతల గురువు బృహస్పతి. సప్త ఋషులలో అంగీరస పుత్రుడు బృహస్పతి. బాల్యంలోనే మహా పండితుడు. బుద్ధిమంతుడైనాడు. వేదాలను కూలంకశంగా అధ్యయనం చేసి, శాస్త్రాలను లోతుగా పరిశీలించి, రూప, గుణ, శీలంతో ప్రకాశించాడు.

భారతీయ సంస్కృతిలో గురువులకు ప్రత్యేకస్థానం ఉంది. యోగ సంప్రదాయంలో పరమ శివుడు ఆదియోగి. గురు సంప్రదాయంలో శివుడే ఆదిగురువు. పరమశివుడు తాండవం చేసే సమయంలో ఆయన చేతి ఢమరుకం నుంచి నాదం(శబ్దం) పుట్టింది. నాదం నుంచి వేదం పుట్టింది. ఈ వేదాన్ని శ్రీ మహా విష్ణువు బ్రహ్మదేవునకు ఉపాదేశించాడు (శివకేశవులకు బేధం లేదు, ఇద్దరూ ఒకే పరమాత్మ యొక్క భిన్న రూపాలు). బ్రహ్మదేవుడు ఈ వేదాన్ని ప్రామాణికంగా తీసుకుని సృష్టి చేశాడు. ఆ తర్వాత ఈ వేదాన్ని బ్రహ్మ దేవుడు తన కుమారుడైన వశిష్ట మహర్షికి, ఆయన తన కూమరుడైన శక్తి మహర్షికి ఉపదేశం చేశాడు. శక్తి మహర్షి తన పుత్రుడైన పరాశర మహర్షికి, ఆయన తన కుమారుడైన వ్యాస మహర్షికి ఉపదేశించాడు.

వ్యాస మహర్షి ఆషాఢ పౌర్ణమి రోజున జన్మించాడు కాబట్టి, ఆ రోజుని వ్యాస పౌర్ణమిగా పేర్కొంటారు. వ్యాసుని అసలు పేరు కృష్ణ ద్వైపాయనుడు. నలుపు రంగులో ఉన్నవాడు కాబట్టి కృష్ణ అనీ, ద్వీపం (ద్వైపాయనము) మీద జన్మించినవాడు కాబట్టి ద్వైపాయనుడు అనీ ఆ పేరు వచ్చిందంటారు. అప్పటి వరకూ ఉన్న వేదాలన్నింటినీ ఒక చోటకు చేర్చి, వాటిని నాలుగు భాగాలుగా విభజించాడు కాబట్టి ఈ కృష్ణ ద్వైపాయనుడు 'వేద వ్యాసుడు'గా మారాడు. వేదవ్యాస మహర్షి మానవ జాతికే గురువు. అందుకే ఆయన పేరిట వ్యాస పూర్ణిమ రోజున గురు పూర్ణిమగా పండుగను జరుపుకుంటున్నాం. ఈ రోజున దేశమంతా గురు పూజా మహోత్సవాన్ని జరుపుకుంటారు. హిందూ సంస్కృతికి మూలమైన శాస్త్రాలన్నింటికీ వ్యాసుడు మూల పురుషుడన్నమాట. అలాంటి వ్యాసుని గురుపరంపరకు ప్రతినిధిగా భావించి, ఆయన పుట్టిన రోజుని గురువులను ఆరాధించే గురు పౌర్ణమిగా జరుపుకోవడం ఆచారంగా వస్తున్నది.

ఏ వ్యక్తికైనా మొదటి గురువు తల్లే. ఆ తర్వాత మనకు జ్ఞానాన్ని అందించి... ఏది మంచో, ఏది చెడో చెప్పే వారు గురువులు. అలాంటి గురువులను పూజించడం కోసం నిర్ణయించిన తిథి గురు పౌర్ణిమ. "గు" అంటే అంధకారం లేదా అజ్ఞానాన్ని, "రు" అంటే నిరోధించుట లేక నశింప చేయుట అని అర్థం. అంటే గురువు అనే పదానికి అజ్ఞానాన్నినశింప చేయువారు అని అర్థం స్ఫురిస్తుంది.

హిందూ సంప్రదాయాలు పాటించే భారతదేశం, నేపాల్, ఇంకా బుద్ధ, జైన సంప్రదాయాలు పాటించే చోట్ల గురు పౌర్ణిమను ఘనంగా జరుపు కుంటారు. ఆషాఢ శుద్ధ పూర్ణిమ రోజున విష్ణుమూర్తి, దత్తాత్రేయ, సాయిబాబా పూజతో పాటు ఆదిశంకరాచార్యుల వారిని కూడా పూజించడం ఆచారం. ఈ రోజున ప్రజలు తమ ఆధ్యాత్మిక గురువులను స్మరిస్తారు. పూజిస్తారు. కట్న కానుకలు ఇస్తారు.గుడికి వెళ్లి ప్రార్థిస్తారు, దేవుళ్ల నుంచి ఆశీర్వాదం తీసుకుంటారు.

విద్యార్థి... సంఘానికి "దేహం" వంటివాడైతే గురువు... "ఆత్మ". అటువంటి గురువును ప్రతి యేటా సత్కరించుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల మీదే కాదు, సమాజం మీద కూడ ఉంది.



## ప్రాథమిక ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ఎండపెల్లి జూలై 20 (ప్రజామంటలు):
ఎండపల్లి మండల అ౦బరిపేట్ న్యూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ.పి. సేవలు, ఐపీ సేవలు ,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ మెడికల్ ఫార్మసి , కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. చిన్నపిల్లలకు ఇంజక్షన్లు వస్తున్నాయా లేదా అని తెలుసుకున్నారు ప్రస్తుత గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల మధుసుధన్, డిప్యూటీ డిఎంహెచ్వో , శ్రీనివాస్ఎమ్మార్వో, ఎంపీడీఓ, డిపిఓ, దేవరాజు, మెడికల్ ఆఫీసర్, పి, లవకుమార్, సూపర్వైజర్, రమణ, స్టాఫ్ నర్స్ సరోజన, ఫార్మసిస్ట్, చంద్రశేఖర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఆరెంజ్ అలర్ట్,

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ధర్మపురి, రాయపట్నం, గోదావరి నది, పరివాహక ప్రాంతాలను, సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**



జగిత్యాల జూలై 20 (ప్రజామంటలు):
ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దృష్ట్యా వాతావరణ శాఖ వారు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపోర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయీ కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద మరియు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడద అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ మధు సూదన్, డిపిఓ, దేవరాజ్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మం రమేష్ కు ఆపరేషన్ ఫోన్ లో పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ జూలై 20 (ప్రజామంటలు):



రెండు రోజుల క్రితం జనగామ జిల్లా తరిగొప్పుల రిపోర్టర్ కుమ్మం రమేష్ ప్రమాదానికి గురి కాగా నీలిమ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ లో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మంచి వైద్యం అందించామని తెలిపారు. కాలు నరాలు తెగిపోవడంతో ఆపరేషన్ చేశామని, ఎలాంటి భయం లేదని, జాగ్రత్తగా చూసుకుంటామని వైద్యులు తెలిపారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి**

**గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




మెట్ పల్లి జులై 20 (ప్రజామంటలు):
జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే మిషన్ పరివర్తన కార్యక్రమం లో బాగంగా ఈ రోజు మెట్ పల్లి లోని నరేంద్ర డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని సూచించారు. యువత పైనే దేశ బావిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమ మహేశ్వర రావు, సి.ఐ. లు నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ లు చిరంజీవి,అనిల్, కిరణ్ కుమార్, నవీన్, శ్యామ్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ పండుగ బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఇందుర్తి ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

చిగురుమామిడి జూలై 20 (ప్రజామంటలు):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా పిల్లలు అమ్మోరు తల్లి పోతరాజు లాంటి వివిధ వేషధారణలలో ఆడుతూ పాడుతూ చాలా సంతోషంగా గడిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ.... భారతదేశం అనేక సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం అందులో తెలంగాణ రాష్ట్రం బోనాల పండుగకు ప్రత్యేకం ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్ర అంతగా ఈ బోనాల పండుగని చాలా చక్కగా జరుపుకోవడం జరుగుతుంది పిల్లలకు చదువుతోపాటు చక్కటి సంస్కృతి సాంప్రదాయాలను అందించాలని ఉద్దేశంతో ప్రతి శనివారం మన పాఠశాలలో కరాటే. క్విజ్ కాంపిటీషన్స్. డాన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తూ ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కున సంపత్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




**జగిత్యాల పట్టణ 24వ వార్డుకు చెందిన రాపర్తి శిరీష కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15,200 రూపాయల విలువ గల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట చందా పృత్విధర్, కొలగాని సత్యం, కౌన్సిలర్ కోరే గంగమల్లు, తదితరులున్నారు.**



**జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీనగేరశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో అమ్మవారికి కూరగాయలతో "శాఖాంబరి" కార్యక్రమం. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.**

# రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా కాంగ్రెస్ పార్టీ**

**హర్షం వ్యక్తం చెస్తున్నా రైతులు**



ఎల్కతుర్తి ప్రజా మంటలు
. రాష్ట్రంలోనే ఎక్కువ మంది రైతులకు ఋణమాఫీ అయిన వారిలో హుస్నాబాద్ రెండో స్దానం. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియ్యోజక వర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ విలెకరులతో మాట్లాడుతూ రుణమాఫీ తెలంగాణ ప్రగతికి నాంది అని వ్యాఖ్యానించారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. లక్షలోపు పంటరుణాలను మాఫీ చేసింది వ్యవసాయ శాఖ రుణమాఫీ నిధులు విడుదల కాగా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి అని రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలలలోనే చేసి చూపించిందని రూ. లక్ష లోపు రుణమాఫీ అయిన సందర్భంగా రైతు లోకానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు కర్షకుల కష్టసుఖాలు తెలిసిన రైతు ప్రభుత్వం మాది అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామిని నిలబెట్టుకున్నాం అని దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసుకుంటున్న శుభసందర్భం ఇది. లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే రూ. లక్ష జమ కావడంతో వారంతా రుణ విముక్తులయ్యారు. యావత్ తెలంగాణ రైతాంగం రుణమాఫీ పండగ చేసుకుంటోందని అన్నారు రైతులంతా సంబరాలు చెసుకుంటు ఉంటే ఓర్వలేని సన్నాసులు ఉనికి కోసం విమర్శలు చెస్తున్నారు అని రాష్టంలో ఋణ విముక్తులైన వారిలో హుస్నాబాద్ నియ్యోజక వర్గం ద్వితీయ స్థానంలో ఉండడం జరిగింది అని మా హుస్నాబాద్ నియ్యోజక వర్గ రైతుల పక్షాన ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిసి మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

## ధర్మపురి స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



ధర్మపురి జులై 20 (ప్రజామంటలు):
ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్ర మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సతీసమేతంగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం సాంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికిన పిదప, వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంభి నరసింహ మూర్తి మరియు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘాలన్నీ ఏకాతాటిమీదకి రావాలి మురహరి రాజు

ఇల్లందకుంట జులై 20 (ప్రజామంటలు):



నాయి బ్రాహ్మణ మిత్రులకు రాష్ట్ర నాయకులకు హుజురాబాద్ నియోజకవర్గ నాయిబ్రాహ్మణ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మురహారి రాజు మాట్లాడుతూ.... ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి సంఘాలు ఐకమత్యంతో ఒకే సంఘంగా ఏర్పడి మన నాయి బ్రాహ్మణ కుల బాంధవుల సమస్యల హక్కుల కోసం పోరాడాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు కోరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కేకేని సన్మానించిన తుమ్మేటి

జమ్మికుంట జూలై 20 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులై శనివారం పదవి బాధ్యతలు స్వీకరించిన కె. కేశవరావు ని హైదరాబాద్ లో తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మరియు మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య.

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్




జగిత్యాల జులై 20 (ప్రజామంటలు): విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను, వారి ఆశలు, ఆశయాలను నెరవేర్చాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శనివారం స్థానిక అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బాగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. యువత మత్తుకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకొంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే మత్తు బానిస అవుతారని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహ పెంచుకొని గ్రామాల్లోని పట్టణ ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కళాశాల అధ్యపకులు, తదితరుల పాల్గొన్నారు.

# భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవలి

## సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు ఉదయ్ కుమార్



ధర్మపురి జులై 20 (ప్రజామంటలు): భారీవర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది కావున వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను గానీ చేతులతో తాకవద్దు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమిత వేగంతో వాహనాలను నడపాలి. భారీ వర్షాలు కారణంగా అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు వెళ్ళాలి. పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి. విపత్కర పరిస్థితుల్లో సహాయం కొరకు డయల్ 100 లేదా యస్ ఐ ధర్మపురి 8712656824 కి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతాం అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు ఉదయ్ కుమార్ తెపిపారు.

# ముదిరాజ్లను బీసీ ఏలోకి మార్చేలా ప్రభుత్వంను ఒప్పించండి

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కు సన్మానం



సికింద్రాబాద్ జూలై 20 (ప్రజామంటలు):
రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయినటువంటి బీసీ ఏ లోకి మార్చే అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ముదిరాజ్ సంఘ నాయకులు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా బుర్ర జ్ఞానేశ్వర్ ను వారు ఘనంగా సన్మానించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దివంగత సీఎం డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డి జారీ చేసిన జీవో 15 ను తిరిగి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని వారు కోరారు. ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చడం వలన రూరల్ ప్రాంతాల్లో కడు పేదరికంలో ఉన్న ముదిరాజ్ కుటుంబాల్లోని చిన్నారులకు విద్యావకాశాలు, యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘ నాయకులు మర్రి ప్రభాకర్ ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్, పి.రమేశ్, గండయ్య, మర్రి లక్ష్మి, జి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం ను సందర్శించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల జూలై 20 (ప్రజామంటలు): ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా మున్సి పల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టరేట్ ఏవో డిపిఓ వివిధ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆషాఢ మాసం “గోరింటాకు సంబరం”


- సంస్కృతీ సంప్రదాయాల వేడుక గోరింటాకు
- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్




జగిత్యాల జులై 20 (ప్రజామంటలు):
సంస్కృతీ సంప్రదాయాల ప్రాధాన్యతలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధ్యక్షతన గోరింటాకు సంబరాలు మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్స్, ఆర్పీ లు ఆధ్వర్యంలో గోరింటాకు సంబురాలు నిర్వహించారు. సంస్కృతీ సంప్రదాయాల ప్రాదాన్యతలో భాగంగా ఆషాఢ మాసం పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో పెద్ద ఎత్తున మహిళలు గోరింటాకు సంబురాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.... ఆషాఢ మాసానికీ, గోరింటాకుకూ విడదీయలేని అనుబంధం ఉందని, ఈ నెలలో ఒకసారైనా గోరింటాకు పెట్టుకొనే ఆనవాయితీ పూర్వకాలం నుంచీ ఉందని పేర్కొన్నారు. వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యదాయకం ఎంతో మంచిదని సూచించారు. గోరింటాకు వల్ల చర్మ రోగాలు చాలా వరకు నిర్మూలించవచ్చని, ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల వారి ఇంట్లో శుభాలు జరుగుతాయని చెప్పారు. అదేవిధంగా గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని , దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ప్రకృతి హితమైన గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని చేతులు, పాదాలకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి, వాతం తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్, ఆర్పీలు మెప్మా సిబ్బంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థికి తీవ్ర గాయాలు

ఎల్కతుర్తి జూలై 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం ఇంద్ర నగర్ గ్రామంలో శ్రీ చైతన్య స్కూల్ పరిమితికి మించి బస్సులో విద్యార్థులను ఎక్కిస్తుండగా యూకేజీ విద్యార్థి కి ప్రమాదవశాత్తు తెగిపోయిన చెవి. అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్న ఎల్కతుర్తి శ్రీ చైతన్య పాఠశాల మరో సారి వార్తల్లో నిలిచింది. పరిమితికి మించి విద్యార్థులను బస్సులో తరలిస్తుండగా ఓ విద్యార్థి చెవికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే విషయమై తల్లిదండ్రులు యాజమాన్యంతో మాట్లాడితే.. దురుసుగా సమాదానం రావడంతో వారు అయోమయంలో పడిపోయారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ విలేజ్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల ప్రణయ్ అనే వ్యక్తి తన కూతురు కొమ్ముల భవిషశ్రీ ని యూకేజీ లో చేర్పించాడు. ఎప్పటిలాగే స్కూల్ కు వెళ్లిన భవషశ్రీ, క్లాసులు పూర్తయిన తర్వాత ఇంటికి తిరిగి వస్తూ వ్యాన్ ఎక్కే క్రమంలో మరో విద్యార్థి బ్యాగ్ తగిలి చెవి పూర్తి గా తెగిపోయింది. గమనించిన స్కూల్ సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు తీవ్రంగా రక్తం పోయింది. స్కూల్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్టు లేకపోవడం, బస్సులో పిల్లలపై పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. స్కూల్ వ్యాన్ లో ముప్పై మందిని మాత్రమే తరలించాల్సి ఉండగా, డెబ్బై మందిని తరలిస్తున్నట్లు తల్లిదండ్రులు గుర్తించి, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, ‘మీకు నచ్చింది చేసుకోండి’ అని దురుసుగా ప్రవర్తించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. సదరు విద్యార్థినిని 108లో హనుమకొండ లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.






# నూతన చట్టాలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## కథలాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

కథలాపూర్ జులై 20 (ప్రజామంటలు):
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా కథలాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడుంబా, గాంజా నివారణకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పి ఉమ మహేశ్వర రావు, సీ.ఐ సురేష్ ఎస్ఐ నవీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండల ప్రజల కృతజ్ఞతలు

## తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ



చిగురుమామిడి జూలై 20 (ప్రజామంటలు):
కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ మాట్లాడుతూ.... రుణ మాఫీ విషయం లో హుస్నాబాద్ నియోజకవర్గం తెలంగాణా రాష్ట్రం లోనే ద్వితీయ స్థానం హుస్నాబాద్. పొన్నం ప్రభాకర్ కి చిగురుమామిడి మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని, ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వంలో లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో అరకొరగా మాఫీ చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని మొదటి విడుత తరువాత లక్ష 50 వేలు, మరో విడుతకి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుంది. తొలివిడతగా లక్ష లోపు ఉన్న రుణాలను గురువారం (జులై 18న) మాఫీ చేసింది. త్వరలోనే లక్షన్నర వరకు, ఆగస్టు 15లోపు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మరొకసారి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదములు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీని రైతు ప్రభుత్వంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు నడుస్తుందని తెలిపారు.

# అర్ధాంగి లేదనే వేదనతో ఆగిన భర్త గుండె స్కందగిరిలో విషాదం

## 28 రోజుల వ్యవధిలో దంపతుల మృతి



సికింద్రాబాద్ జూలై 20 ( ప్రజామంటలు): ఆలుమగల ప్రేమలు ఒక జీవిత కాలనికి చాలనివి. ఓ కవి అన్నారు. అర్ధాం గిని కోల్పోయిన బాధను జీర్ణిం చుకోలేని ఓ భర్త తీవ్ర మనో వేధనకు గురై తనువు చాలించిన హృదయ విదారకమైన ఘటన ఇది. స్థానికుల కథనం ప్రకారం.. పద్మారావునగర్ లోని స్కందగిరి ప్రాంతానికి చెందిన జిల్ల లక్ష్మన్ (80), నీలవేణి (70) లు గత కొంతకాలంగా తమ కుటుంబసభ్యులతో కలసి నివసిస్తున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నీలవేణి గత నెల 22న అనారోగ్యంతో చనిపోయింది. అయితే భార్య నీలవేణి మృతిని తట్టుకోక, నిత్యం మనోవేధనతో బాధపడుతూ వస్తున్న లక్ష్మన్ శనివారం ఉదయం గుండె ఆగి చనిపోయాడు. ఈ ఘటన స్థానిక కాలనీ వాసుల్లో విషాదం నింపింది. కేవలం నెల రోజుల లోపే దంపతులిద్దరు చనిపోవడం పట్ల కంటితడిపెట్టారు. దంపతులిద్దరు కేవలం 28 రోజుల వ్యవధిలో, అదీ శనివారం చనిపోవడం గమనార్హం. నెల రోజుల్లోనే తల్లిదండ్రులిద్దరిని కోల్పోయిన కుమారుడు చలం ను పలువురు పరామర్శించి, సానుభూతి తెలిపారు.

# మోడల్ స్కూల్ వరకు బస్సు వేయాలని వినతి పత్రం





ఎల్కాతుర్తి జులై 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలము లోని ఇందిరా నగర్ శివారులో ఉన్న మోడల్ స్కూల్ దారి, మెయిన్ రోడ్డు నుండి స్కూల్ వరకు ఉన్న మట్టి రోడ్డు వర్షాకాలం ప్రభావం చేత గుంతలు, గుంతలు గా, పడి బడి పిల్లలు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. దీన్ని తక్షణమే మరమ్మత్తు చేయించి శాశ్వత పరిష్కారానికి సిమెంటు రోడ్డు వేయించగలరని, మోడల్ స్కూల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు, సంబంధిత ఎల్కతుర్తి డిప్యూటీ ఎమ్మార్వో బద్రు నాయక్, ఎంపీడీవో విజయ్ కుమార్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది. సంబంధిత పై అధికారులతో మాట్లాడి, తక్షణమే చర్యలు తీసుకొని మరమ్మత్తులు చేయించగలరని బడి పిల్లల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. మోడల్ స్కూల్ పిల్లలు తల్లిదండ్రులు హింగె భాస్కర్. హింగే రాజు, రమేష్, గొర్రె శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, మంకని చేరాలు, నరేష్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో వానరం మృతి అంత్యక్రియలు నిర్వహించిన గ్రామస్తులు





భీమదేవరపల్లి జూలై 20 (ప్రజామంటలు): మండలంలోని ముత్తారం గ్రామంలో శనివారం విద్యుత్ షాక్ తో వానరం మృతిచెందగా, వానరానికి భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు వైభవంగా అంత్యక్రియలు చేశారు. ఈ మధ్యకాలంలో గ్రామములో విపరీతమైన కోతులు గుంపులు గుంపులుగా వందల సంఖ్యలో సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామపంచాయతీ సమీపంలో విద్యుత్ పోల్ పై మృతి చెంది ఉండడంతో, చలించిపోయిన గ్రామస్తులు మానవత్వాన్ని చాటే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వానరానికి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, వానరాన్ని ఆంజనేయుడుగా భావించి సమాధి చేసిన ప్రాంతంలో విగ్రహాన్ని నిర్మిస్తామని అన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ బిజెపిలకు లేదు

### హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి

భీమదేవరపల్లి జూలై 20 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్లు కేటాయించి నెల వ్యవధిలోనే మూడు విడుతలుగా రుణమాఫీ చేయడాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఒకేరోజు దాదాపు 7 వేల కోట్లు రుణమాఫీ లక్ష లోపు రుణాలుగా గల రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం సాహసోపేత, చారిత్రాత్మకమైన నిర్ణయంగా భావిస్తున్నామని వర్షం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పి, పది సంవత్సరాలు గడిచినా ఆ లక్ష కూడా పూర్తిగా జమ చేయలేదని ఎద్దేమో చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే స్విస్ బ్యాంకుల్లో గల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోనే ప్రతి కుటుంబానికి 15 లక్షలు జమ చేస్తామని చెప్పి "జన్ ధన్" ఖాతాలు తెరిపించి పది ఏళ్లు గడిచిన 10 పైసలు కూడా జమ చేయలేదని అన్నారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయలేని బిజెపి ప్రభుత్వం బడా పారిశ్రామిక వ్యక్తులకు మాత్రం 15 లక్షల కోట్లు రుణమాఫీ చేసి రైతుల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమని అన్నారు. బిఆర్ఎస్ లాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతా తిరుగుతూ, ప్రజాభిప్రాయాన్ని స్వీకరించడం ప్రజాపాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కో.కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, కో.కన్వీనర్ ద్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, చెప్యాల ప్రకాష్, ఎదులాపురం తిరుపతి, కొయ్యడ కొమరయ్య, వడ్డేపల్లి మల్లేశం, రేణికుంట్ల బిక్షపతి, పొన్నాల ఫ్రాన్సిస్, వేముల జగదీష్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, తక్కలపల్లి రాజగోపాల్ రావు, చందుపట్ల వీర సోమయ్య, కోడం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

### అంగన్వాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



గొల్లపల్లి జూలై 20 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలో నీ గొల్లపల్లి చిల్వకోడూరు దమ్మన్నపేట లక్ష్మీపూర్ తిరుమలపూర్ అగ్గిమల్ల చెందోలి గోవిందపల్లి దట్నూరు రంగదాముపల్లి అంగన్వాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు సూపర్వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరం దాటిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేసుకుని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ మమత జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ హరిప్రియ, అనంతలక్ష్మి విజయ, ఉమ, జమున, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో, సైన్స్ లో చక్కని ప్రతిభను కనబరిచిన వర్ష కొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఇబ్రహీంపట్నం జూలై 20 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామం లో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థి సల్వాల ముత్యం రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో రన్నింగ్ ఈవెంట్లో చక్కని ప్రతిభను కనబరిచారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫోరం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు ఇబ్రహీంపట్నం మండల టాపర్ గా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని బి. హాసిని. ఇద్దరు విద్యార్థులకు శాలువా మెమెంటుతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేందర్ మరియు మాజీ ఎంపీటీసీల మండల పోరం అధ్యక్షులు వెంకటే, మాజీ ఉపసర్పంచ్ మంగలి పెల్లి లక్ష్మణ్, ఉపాధ్యాయులు ,విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో భేటీ అయిన మాజీ శాసనసభ్యుల సంఘం



హైదారాబాద్ జూలై 20 (ప్రజామంటలు): శాసనమండలి ప్రాంగణంలో ఈరోజు ఉదయం మాజీ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రులు మరియు మాజీ శాసన మండలి సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కారకులైన మాజీ శాసన సభ్యులు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డినీ సన్మానించాలని తీర్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి సంబంధించి మరొకసారి సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు జి. రాజేశం గౌడ్, రామ్ కిషన్ రావు, సుద్దాల దేవయ్య, నేరెళ్ల ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మరియు మాజీ శాసనసభ్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ లింగయ్య, మాజీ శాసనసభ్యులు రాజారెడ్డి, పి. సారయ్య, సంజీవ్ రావు, డాక్టర్. కె. నగేష్, పండరి, ఆరేపల్లి మోహన్, కత్తెర గంగాధర్, సత్యనారాయణ గౌడ్ మాజీ శాసనమండలి సభ్యులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండల ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి



గొల్లపల్లి జులై 10 (ప్రజామంటలు): భారీ వర్షాల నేపథ్యంలో గొల్లపల్లి మండల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుంది. కావున వాటి వద్దకి ఎవరు వెళ్లవద్దు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను గానీ చేతులతో తాకవద్దు. చెరువులు, కాలువల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువల వద్దకు వెళ్ళరాదు. వర్షం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమిత వేగంతో వాహనాలను నడపాలి. భారీ వర్షాలు కారణంగా అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకువెళ్ళాలి. పిల్లలు, యువకులు, చెరువులు దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి. విపత్కర పరిస్థితుల్లో సహాయం కొరకు ఎస్సై గొల్లపెల్లి ఫోన్ నెంబర్ 8712656826. 100 కి కాల్ చేసి సమాచారం అందిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతాం అని తెలిపారు.

# రైతురుణ మాఫీ అందరికి వర్తింపజేయాలి




వేలేరు జూలై 20 (ప్రజామంటలు): వేలేర్ మండల పీచర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీని అర్హులైన రైతులందరికి వర్తింపజేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు కొయ్యడ మహేందర్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం రూ. లక్ష లోపు రుణం ఉన్నవారందరికి మాఫీ చేస్తామని చెప్పి తీరా కొంతమంది పేర్లతోనే జాబితా ఇవ్వడంతో మిగితా రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో పేర్లులేని రైతులు బ్యాంకు అధికారుల వద్దకు వెళిల అడిగితే సమాధానం చెప్పడం లేదని, వ్యవసాయ అధికారులు చూట్టూ తిరిగినా లాభం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం అందరికి రుణమాఫీ చెయాలని కొంతమందికి మాఫీ చేసి మిగితా వారికి చేయకపోవడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతుబంధు నిధులు సకాలంలో విడుదల చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మధ్యవరకు వచ్చిన కూడా రైతుభరోసా నిధులు ఇవ్వకుండా రైతులను అప్పులపాలు చేస్తుందని ఆరోపించారు.

# జగిత్యాల జిల్లాలో 9 ఆలయాలకు 10 లక్షల చొప్పున టిటిడి ఆధ్వర్యంలో భజన మందిరాలకై ప్రొసీడింగ్స్ అందజేత



జగిత్యాల జులై 20 (ప్రజామంటలు): బి.ఆర్.ఎస్. పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ మాజీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ పత్రిక విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... కేసీఆర్ ఇచ్చిన అవకాశం తో 2020-2023 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సమయం లో అప్పటి తి తి దే చైర్మన్

వై వి సుబ్బారెడ్డి సహకారం తో కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల, సిద్దిపేట, మంచిర్యాల, వేములవాడ, ఖానాపూర్ నియోజకవర్గల పరిధిలో 94 దేవస్థానాలకు/ఆలయాలకు నిధులు మంజూరు చేయించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గం లో 9ఆలయాలకు ఒక్కొక్కదానికి 10 లక్షలు మంజూరు చేయించడం జరిగింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ విషయంలో ప్రభుత్వం వేసిన కమిటీ ఏమి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని 14 ఏళ్ల పాటు కేసీఆర్ పోరాడి తెలంగాణ సాధించారని,, యువతను ప్రోత్సాహిస్తూ పార్టీ ని ముందుకు తీసుకోని వెళ్తామని చెప్పారు.

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోందన్నారు. లక్ష రుణమాఫీ చేశామని, చెబుతూనే, రూ 2 లక్షలు మాఫీ చేస్తున్నట్లు పత్రిక ప్రకటనలు...! ప్రకటనల కోసం కోట్ల రూపాయల విలువ చేసే ప్రకటనలు చేశారన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టారు..! రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసారు..! పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టారు రేవంత్ సర్కార్‌ను. రైతు భరోసా పేరుతో రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు చెల్లించాల్సిన 'రైతు భరోసా' సొమ్ము రూ.20 వేల కోట్లకు పైనే! రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి రైతులకు మేలు చేసినట్లు మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్. రైతుబంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7,000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించి రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ అన్నారు. 40 లక్షల పైచిలుకు రైతులు రూ. లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేస్తారన్నారు.

2014, 2018 లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత ఉందా అని ప్రశ్నించారు. 2014 లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందన్నారు. 2018 లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు..! యాసంగి రైతు బంధు లోనే 2 వేల కోట్లు ఎగ్గొట్టారు...! వానాకాలం రైతు భరోసా ఊసే లేదు.. కోటి 30 లక్షల ఎకరాలకు ఇస్తారనుకున్నా, ఎకరాకు రూ.7500 చొప్పున రూ.10 వేల కోట్లు ఎగ్గొట్టారు..

పాస్ బుక్ ప్రామాణికమైతే మళ్ళీ రేషన్ కార్డు ఎందుకు అని ప్రశ్నించారు. రుణమాఫీ కి రేషన్‌కార్డు నిబంధన పెడితే కుటుంబంలో రైతుకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుంది..! తద్వారా మరో 18 లక్షల మంది రైతులు తగ్గే అవకాశం ఉంది..! ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించేవారు ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మినహాయిస్తే, మరో 2 లక్షల మంది తగ్గుతారు%®%! వీరందరిని తొలగింపు ద్వారా 40 లక్షల మంది మేరకే రుణమాఫీ పథకం పరిధిలోకి వస్తారన్నారు. రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే యజమానికి భార్య, ఇద్దరు కుమారులు ఉంటే, వారికి పెళ్ళిళ్ళు అయి వేర్వేరు కాపురాలు ఉంటాయి, కానీ, 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు జారీ కానందున వారికి రేషన్ కార్డులు లేవు, తండ్రి రేషన్ కార్డు మీదూవారి పేర్లు ఉంటాయి..! వాళ్ల పేరు మీద భూమి ఉంటే వీరికి రుణమాఫీ వర్తిస్తుందా..లేదా అని ప్రశ్నించారు. బ్యాంకుల నుండి తీసుకున్న ఆయా రుణాల మొత్తాన్ని చెల్లించి 'డిఫాల్టర్ల' జాబితా నుండి రైతులను తొలగించి కొత్తగా రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలి. రైతుబంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7,000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించి రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్. కాంగ్రెస్ మానిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలి. అర్హులైన అందరు రైతులకూ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కి పట్టాదారు పాస్ బుక్ ప్రాతిపదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతా ఇచ్చారు...! దీనికి ప్రకారం పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఒకే వేదికపై రుణమాఫీ గురించి మంత్రుల తలోమాట. అబద్దాలు ఆడుతూ అడ్డంగా దొరికిన మంత్రులు అన్నారు.

భట్టి విక్రమార్క రుణమాఫీకీ 6 వేల కోట్లు విడుదల.!
తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీ కీ 31 వేల కోట్లు విడుదల అంటున్నారు.
దావ వసంత సురేష్ మాట్లాడుతూ....రైతులకు చేసేది రుణమాఫీ ప్రక్రియ కాదు ఎగనామా ప్రక్రియ
రైతులందరికి రుణమాఫీ చేయాలనీ 6 గ్యారంటీలు అమలు చేసి కళ్యాణలక్ష్మికి తులం బంగారం ఇవ్వాలని, 4 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిటిడి దేవస్థానం నుండి జగిత్యాల నియోజకవర్గం లోని 9 ఆలయాలకు 90లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి వివిధ ఆలయాకమిటిల సభ్యులు శాలువాతో సన్మానం చేశారు.

**మంజూరైన ఆలయాల వివరాలు:**

1)జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణవాడలోని రామ మందిరం, 2) గుట్టరాజేశ్వర స్వామి ఆలయం
3)ధరూర్ క్యాంప్ లోని కోదండ రామాలయం, 4) బీరప్ప ఆలయం, 5) రాయికల్ పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం, 6) రాయికల్ మండల కొత్తపేట గ్రామంలోని నాగాలయం, 7) జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట్ గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం, 8) తిప్పన్నపేట్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం, 9) రాయికల్ మండల సింగరావుపేట్ గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం.

జగిత్యాల శ్రీరామ మందిరం ఉమాకాంతశర్మ, విషు శర్మ, శ్రీధర గణపతి, బీరప్ప ఆలయం నుండి వొళ్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, చెట్టే రమేష్ కురుమ సంఘ నాయకులు రాయికల్ ఆంజనేయస్వామి ఆలయం, కొత్తపేట నాగలయం కౌన్సిలర్లు శ్రీధర్, అనిల్, మహేష్, సత్యనారాయణ, ఉదయశ్రీ ప్రొసీడింగ్ కాపీ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కొప్పుల ఈశ్వర్,మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్,మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి,జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు మాజీ జడ్పీటీసీ కోల్ముల రమణ, మాజీ జడ్పీటీసీ జలంధర్, ఫ్యాక్స్ చైర్మన్ గందే మాధవరావు కౌన్సిలర్లు ఆవారి శివాకేసారి బాబు,తురగ శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్ కుమార్, మహేష్ గౌడ్, సత్యనారాయణ, బి ఆర్ యస్ సీనియర్ నాయకులు,శీలం ప్రవీణ్, నక్క గంగాధర్, చింతల గంగాధర్, ఎల్గందుల ఉదయశ్రీ, స్పందన, రత్నాకర్ రావు, సాగి సత్యం రావు, వొళ్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, పడిగేల గంగా రెడ్డి, నీలి ప్రతాప్, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులపై జోక్యం చేసుకోండి

- మా ఎమ్మెల్యేలు బెదిరించి చేర్చుకుంటున్నారు
- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు భారాస వినతి



హైదరాబాద్, (ప్రజా మంటలు): మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు కెటిఆర్ వెంట ఉన్నారు.

## బంగ్లాదేశ్‌లో మహా రిజర్వేషన్ ఉద్యమం

- స్వదేశానికి వస్తున్న భారతీయులు

ఢాకా (ప్రజా మంటలు): ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించాలంటూ బంగ్లాదేశ్‌లో విద్యార్థులు చేస్తోన్న ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో అక్కడ చదువుకుంటున్న పలువురు భారత విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి చేరుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారు 1000 మంది విద్యార్థులు వచ్చారు. వారిలో 778 మంది సరిహద్దు మార్గాల ద్వారా రాగా, మరో 200 మంది విమానాల్లో సొంత దేశానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్(ట్విటర్) వేదికగా వెల్లడించారు. అంతర్జాతీయ సరిహద్దు ద్వారా బంగ్లాదేశ్ నుంచి భారత్ చేరుకుంటున్న విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి ఢాకాలోని భారత హై కమిషన్ అన్ని సదుపాయాలు కల్పిస్తోందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ నిమిత్తం పౌర విమానయాన శాఖ, సరిహద్దు భద్రతా దళంతో సంప్రదింపులు జరుపుతోందని వెల్లడించింది. ఇప్పటికే దాదాపు 1000 మంది విద్యార్థులు స్వదేశానికి రాగా.. ఇంకా వివిధ విశ్వవిద్యాలయాల్లో ఉన్న 4వేల మంది విద్యార్థులతో హై కమిషన్ కాంటాక్ట్‌లో ఉంది. ఆందోళనకారులు, పోలీసులకు మధ్య జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటివరకు 100 మందికి పైగా మృతిచెందినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో శుక్రవారం అర్ధరాత్రి నుంచి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. సైన్యాన్ని రంగంలోకి దించారు. పలు చోట్ల పెద్దఎత్తున ఆర్మీ బలగాలను మోహరించారు. దాంతో విమాన టికెట్లు బుక్ చేసుకున్న వారు.. విమానాశ్రయాలకు చేరుకోవడం కష్టంగా మారింది. కర్ఫ్యూ నేపథ్యంలో కొన్ని సంస్థలు విమాన సేవల్ని రద్దు చేశాయి. ప్రస్తుత పరిస్థితుల వేళ.. బంగ్లా ప్రధాని షేక్ హసీనా అధికారిక విదేశీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆమె స్పెయిన్, బ్రెజిల్ వెళ్లాల్సి ఉంది. అలాగే ఆందోళన చేస్తున్న విద్యార్థులను ఆమె చర్చలకు ఆహ్వానించారు. ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండో శ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు.

## ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు హాజరుకావాల్సిందే..

- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు - ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

## కులగణన వల్ల అనేక సమస్యలు

- కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్



న్యూఢిల్లీ (ప్రజామంటలు): దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలని కొంతకాలంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కులగణనపై స్పందించిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో కులగణన చేపట్టేందుకు మద్దతు తెలిపారు. కానీ, అది సమాజ విభజనకు దారి తీస్తుందన్నారు. అందుకే వాటి సమాచారాన్ని బహిర్గతం చేయకూడదని హెచ్చరించారు. కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపు కోసం నిర్దిష్ట డేటా తరచూ అవసరమవుతోంది. న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలోనూ ఈ డేటా ఉపయోగపడుతుంది. కులగణన నిర్వహించడం అవసరమే. కానీ, ఇందులో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కులగణన ద్వారా సమాజంలో విభజన ఏర్పడే అవకాశం లేకపోలేదు. కాబట్టి ఈ గణాంకాలను బయటకు తీసుకురావడం అంత మంచిది కాదు. ఎన్డీయే ప్రభుత్వంలో దీనిపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని విలేకరుల సమావేశంలో చిరాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని భారత్‌లో చూడవచ్చు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో కనుక చూస్తే కొందరు ఆదివాసీలు వీటికి దూరంగా ఉంటున్నారు. అలాంటి వారందరినీ ఒకే గొడుగు కిందకి తీసుకురాగలమా? కులగణనకు ముందు ఒక ముసాయిదా తీసుకురావాల్సి ఉంటుంది. దాన్ని పరిశీలించి కీలక నిర్ణయాలు తీసుకోవాలి. అది వచ్చేంత వరకు నేనేమీ మాట్లాడలేను అని పేర్కొన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రతిపక్షాలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు, చదువుకునే పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు



ఎల్కతుర్తి జులై 20 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వల్లభ పూర్ లో ప్రధానోపాధ్యాయుడు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు చెందిన రోజు వారి హాజరు ను మరియు జూన్ నెలలో జరిగిన నెలవారీ పరీక్ష ఫలితాలను విద్యార్థుల తల్లిదండ్రుల కు వివరించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు డి ఎన్ ఆర్ ట్రస్ట్ ములుగు వారి చేత 10,000 రూపాయల విలువ కలిగిన చూచి రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ , తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క ఇంటి పని ని ప్రతీ రోజు గమనించాలి,.వారి దైనందిని ని పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థులు ప్రతీ రోజు పాఠశాలలకు హాజరు అయ్యేటట్టు భాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరజ ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామి, పద్మ లత , ప్రేమ్ ప్రసాదరావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి మండల స్థాయి అధికారులతో రివ్యూ సమావేశం

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి



గొల్లపల్లి జూలై 20 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండల కేంద్రంలోనీ ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాల కారణంగా ప్రభలె సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,మండలంలో ఎక్కడైనా జ్వరాలతో బాధపడుతున్న వారు ఉన్నట్లయితే వెంటనే వైద్య సహాయం అందించాలని,మెడికల్ పరంగా ఎటువంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని,రైతులకు సంబంధించి రుణాలు మాఫీ కానివారి జాబితాను సిద్ధం చేసి,వారికి రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని,అదే విధంగా గొల్లపెల్లి మండలంలోని ప్రభుత్వ భూమి ఏ గ్రామంలో ఎంత ఉన్నది జాబితా తయారు చేసి తనకు అందజేయాలని అన్నారు. మండల కేంద్రంలో నుండి గుంజపడుగు వెళ్లే దారిలో ప్రభుత్వ భూమి గురించి ఆరా తీశారు ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే సహించేది లేదన్నారు త్రాగు నీరు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వర్షాల కారణంగా పాడైన రోడ్డు మరియు వెడల్పు పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్ అండ్ బి ఏ డిని అడగగా రెండు చోట్ల పనులకు అడ్డుగా ఉన్నవారికి వాళ్లకి నోటీసులు అందజేశామని తెలిపారు వెంటనే మరమత్తులు చేయాలని, విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మరియు విద్య, ఏ శాఖకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సాయి బాబా, తాసిల్దార్ జమీర్, పంచాయతీరాజ్ డిఇ రెహమాన్, ఆర్ అండ్ బి ఏడి శ్రీనివాస్, ఇరిగేషన్ డిఇ ఖాన్, ఎంపీడీవో రామ్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్ మృతుడి ఫ్యామిలీని ఆదుకుంటాం

### కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



సికింద్రాబాద్ జూలై 20 (ప్రజామంటలు): ఈనెల 6న బద్రీనాథ్ ఆలయ దర్శనం ముగించుకొని వస్తున్న హైదరాబాద్ యాత్రికులపై కొండ చరియలు విరిగి పడి దుర్మరణం పాలైన స్కందగిరి కి చెందిన దార సత్యనారాయణ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం స్కందగిరి లోని ప్రియా ఆపార్ట్మెంట్ లోని బాధితుడి ఇంటికి వెళ్ళిన కేంద్ర మంత్రి ఈసందర్భంగా మృతుడి భార్య హేమలత, కుమారుడు సాయి నిఖిల్ లను పరామర్శించి, సానుభూతి తెలిపారు. దుర్ఘటన జరిగిన రోజు తాను ఉత్తరాఖండ్ లోనే ఉన్నానని, మన హైదరాబాద్ వాళ్ళని తెలుసుకున్న తాను సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులను ఆదేశించానన్నారు. ఉన్నత చదువులు చదివిన మృతుడి కుమారుడు సాయి నిఖిల్ కు ఉద్యోగం ఇప్పిస్తానని కేంద్ర మంత్రి హామినిచ్చారు. మంత్రి వెంట బీజేపీ సీనియర్ నాయకులు టి.రాజశేఖర్ రెడ్డి, ఎక్కాల శ్రీనివాస్ ఉన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com